
## 10న మహాధర్నాను జయప్రదం చేయండి
### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9 :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేఖ బడ్జెట్ అని, ఈ బడ్జెట్‌కు వ్యతిరేఖంగా ఈనెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ.. కేంద్ర బడ్జెట్ ప్రజల జీవితాలను, శ్రామిక ప్రజల బతుకుదెరువుకు శాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేఖ విధానాలను అమలు చేస్తున్న నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, శ్రామికులు, ఇతర ప్రజానీకం ఐక్యంగా పోరాటాలు నిర్వహించడం తప్ప మరో మార్గం లేదన్నారు. వ్యవసాయానికి సబ్సిడీలు మొత్తం ఎత్తివేసి రైతురాజ్యం అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇందిరాపార్కు వద్ద జరగనున్న మహాధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మహాపడి పూజలో విష్ణువర్ధన్‌రెడ్డి



మహా పడిపూజలో విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9 :** ఫరూఖ్‌నగర్ మండలం రంగంపల్లి గ్రామంలో ఫరూఖ్‌నగర్ మండల బీజేపీ అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో షాద్‌నగర్ సీనియర్ బీజేపీ నాయకుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి, గురుస్వామి భూపాలచారి ఆశీస్సులు తీసుకున్నారు. అనం తరం విష్ణువర్ధన్ రెడ్డిని భూపాల చారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాటి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, కొత్తూరు మండల అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి, బాల్‌రెడ్డి, ఆనెమోని కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం**
**కల్వకుర్తికి రూ.5 కోట్ల మంజూరుకు కృషి**
**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**తలకొండపల్లి ఫిబ్రవరి 9: ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల పరిధిలోగల వెల్జాల్ గ్రామంలోని వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించిన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవానికి రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. నిజాలు గుట్టపైన అంగరంగ వైభవంగా ఈ కళ్యాణోత్సవం నిర్వహించారు. మండలంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై నరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. భక్తులతో పాటు కళ్యాణోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణం ముగిసే వరకు జరుగుతున్న తీరును ఆలకించారు. ఈ సందర్భంగా





కళ్యాణోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, పాల్గొన్న మంత్రి జూపల్లి ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, హాజరైన భక్తులు, ప్రజలు

రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు విద్యార్థులు సైతం విద్యతోపాటు ఆధ్యాత్మిక చిం తన అలవర్చుకోవాలన్నారు. భక్తి మార్గంతో ఎన్నో సుగుణాలు దరిచేరుతాయని, చెడును వదిలేసి మేలు చేకూర్చే విధంగా తమ పనులు నిర్వహించే విధంగా తయార య్యేం దుకు భక్తి మార్గం గొప్పదని ఆయన సూచించారు. ఎంత ఆస్తులు, అంతస్తులు సంపాదించిన తృప్తి లేని జీవితం వ్యర్థమని, కుటుంబంతో సహా సంవత్సరంలో ఒకసారైనా తీర్థయాత్రలకు వెళ్లాలని దాంతో ఎంతో జ్ఞానం లభిస్తుందని ఆయన సూచించారు. రాష్ట్ర పర్యాటక శాఖ నుంచి కల్వకుర్తి నియోజకవర్గంలోని మొదలగు దేవాలయ, ధర్మాదాయ కార్యక్రమాలకు 5 కోట్ల రూపాయలు మంజూరు కి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వేదాద్రి గుట్టపై ఇంత పెద్ద ఎత్తున నిర్వహించి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడం అభినందనీయమని భక్తులను నిర్వాహకులను కొనియాడారు. అనంతరం కళ్యాణానికి హాజరైన వారికి నిర్వాహకులు పెద్ద ఎత్తున శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కల్వకుర్తి మున్సి పల్ చైర్మన్ ఎడమ సత్యం, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రాములు, డేవిడ్, మాజీ ప్రజా ప్రతినిధులు అంబాజీ, రమేష్ యాదవ్, వెంకటయ్య, ఆమంగల్ సీఐ ప్రమోద్ కుమార్, ఎస్సై శ్రీకాంత్, తాసిల్దార్ నాగార్జున, తో పాటు ఆయా గ్రామాల భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, చైర్మన్ రెడ్డి

**యాచారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 60 లక్షల నిధులతో నిర్మించిన ఫెర్టిలైజర్ గోదామును ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అప్పులలో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళుతున్నారని కొనియాడారు. రైతుల రుణమాఫీ చేసి రైతులకు ఎంతో మేలు చేశారని అన్నారు. త్వరలో రైతుల ఖాతాల్లో డబ్బులు వేసి వారికి చేతనే నీకే అన్ని విధాలుగా ఆలోచనలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. యాచారం మండలంలో మేడిపల్లి మాల్‌లో మరో రెండు సంఘంలా ఏర్పాటు కృషి చేస్తామని అన్నారు. డిసిసిబి ఆధ్వర్యంలో పిఎసిఎస్ ప్రహరీ గోడ , దుకాణాల సముదాయం కొరకు డిసిసిబి చైర్మన్ కొత్త కొమ్మ సత్తయ్య గౌడ్ ను ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన స్పందిస్తూ డిసిసిబి తరఫున 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని తెలిపారు. నిధులు ఏమైనా కొరత ఉంటే తమ నుండి అందజేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బీలకంటి చంద్రశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, పట్నం మార్కెట్ డైరెక్టర్లు మస్క నరసింహ, గులాం అక్బర్, మాజీ ఎంపీటీసీ కోర్ర అరవింద్ నాయక్ ,మోటే శ్రీశైలం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కారిగ్ యాదయ్య, సి ఓ నాగరాజు, డైరెక్టర్లు శశికళ, సరూప, కళమ్మ, మధుకర్ రెడ్డి,మూడెళ్ల వెంకట్‌రెడ్డి, నేర్ర శ్రీశైలం, తెలుగమల్ల ప్రశాంత్, సాజిద్,పాల్గొన్నారు.

## ఢిల్లీలో అమృత బిందువులు ఆవిష్కరణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, ఆదిలీలా ఫౌండేషన్, తెలుగు సాహిత్య కళా పీఠం, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త నిర్వహణలో భాగంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ను పురస్కరించుకొని, ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రెండు రోజుల పాటు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆదిలీల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.ఎస్. ఆదినాయణ అధ్యక్షతన శనివారం సాయంత్రం సుమారు యాభై మంది కవులతో నిర్వహించిన కవి సమ్మేళనం అనంతరం వడిచర్ల సత్యం మణిపూసల కవితా ప్రక్రియలో రచించిన అమృత బిందువులు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన డా.ఈటెల సమ్మన్న, మాట్లాడుతూ, దేశ రాజధానిలో తెలుగు సాహిత్య కార్యక్రమాల జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటివి మన భాష మనుగడకు ఉపయోగ పడతాయన్నారు. మణిపూసల కవితా ప్రక్రియలో రాయబడిన ఈ పుస్తకంలో అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో నైతిక విలువలు గురించి ఉన్న ఈ పుస్తకం అందరూ చదువదగినదని పేర్కొన్నారు. ప్రముఖ పాత్రికేయులు, ఫారిన్ కరస్పాండెంట్ అధ్యక్షులైన వెంకట్ నారాయణ ఆత్మీయ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కొన్ని కోట్ల మంది ప్రజలు తెలుగును మాట్లాడతారని, భాషను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. గౌరవ అతిథులుగా పాండిచేరి నుండి విచ్చేసిన రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీపతి, సి.వి శ్రీనివాస మూర్తి, కృష్ణ సుందరి, పి.వి.ఆర్ మూర్తి, తెలుగు సాహిత్య కళా పీఠం ప్రధాన కార్యదర్శి పట్టాల అశోక్, అనంత వ్యవస్థాపక అధ్యక్షులు తూర్పు మల్లారెడ్డి, వ్యవస్థాపకులు దోరవేటి, అధ్యక్షులు బొబ్లాద్ రాఘవేంద్రాచార్యులు, ప్రధాన కార్యదర్శి టి ఆశీర్వాదం, శతావధాని డా.మలుగ అంజయ్య, కోటం చంద్ర శేఖర్ లు హాజరయ్యారు. మణిపూసల సృష్టికర్త వడిచర్ల సత్యం ప్రస్తుతం కందనెల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుండి, ఢిల్లి నుండి సాహితీ ప్రియులు పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యతిథులు

## కాంగ్రెస్ సంబరాల్లో ఎమ్మెల్యే, ప్రముఖులు
### డప్పు కొట్టి దరువేసిన శంకరన్న



కాంగ్రెస్ సంబరాలో డప్పు కొడుతున్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రముఖులు

**నందిగామ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ.. బీసీ కుల గణన అసెంబ్లీలో ఆమోదం పొందిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ల ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ సంబరాలు అంబరాన్నంటాయి. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నందిగామకు చేరుకోగానే మహిళలు మంగళహారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం క్రేన్ సహాయంతో భారీ గజమాల వేశారు. డప్పులతో స్వాగతం పలికారు. కార్యకర్తలు టపాకాయలు కాల్చారు. దారి పొడుగునా ప్రత్యేక వాహనం పై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు పూల వర్షం కురిపించారు. వేడుకల్లో కాంగ్రెస్ నేత నీలం మధు, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, డైరెక్టర్ సి మల్లేష్ ,పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, బుయ్యని వీరేందర్ గౌడ్ ,గుండాల వేణుగోపాల్ , శివగళ్ల సుమన్, బుగ్గ శ్రవణ్, బి లింగం గౌడ్,ఎర్రగారి రమేష్, అంతయ్య, సాములయ్య,అభిమానులు తదితరులు ఉన్నారు.

## గోపాల్‌రావుకు ఎంపీ , బిజెపి నేతల నివాళులు



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రోడ్డుప్రమాదంలో మృతిచెందిన చలువాది గోపాల్‌రావుకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌కు చెందిన బిజెపి మండలశాఖ మాజీ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు సోదరుడు గోపాల్‌రావు ఇటీవల ప్రమాదంలో మృతిచెందగా ఆదివారం అంకుశాపూర్‌లో దశదినకర్మ నిర్వహించారు. ఈసందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు పలువురు బిజెపి నాయకులు విచ్చేసి గోపాల్‌రావు చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. గోపాల్‌రావు కుటుంబసభ్యులను ఎంపీ రాజేందర్ పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు బసవ రాజుగౌడ్, సహకార సంఘం మాజీ వైఎస్‌చైర్మన్ ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కొంతం నర్సింహ్మారెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


## రైతులకు అండగా ఉంటాం .. భీమ్‌భరత్

**శంకర్ పల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** భూములు కోల్పోయిన గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. గిరిజనులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 30వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన భీమ్ భరత్ మాట్లాడుతూ కబ్జా కోరల నుంచి గిరిజనుల భూములకు విముక్తి కల్పించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. నిరుపేద గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల భూమిని కబ్జా చేసి గిరిజనులపైనే కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడడం సరికాదని అన్నారు.

# ఘనంగా చిత్తారమ్మ, శ్రీపెద్దమ్మల జాతర

**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**
**పాల్గొన్న పలు పార్టీల రాష్ట్ర,జిల్లా నాయకులు**
**శామీర్‌పేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

పొన్నాల్ గ్రామంలో శ్రీగండి చిత్తారమ్మ,శ్రీపెద్దమ్మల జాతర ఘనంగ జరిగింది. ఆలయ ప్రాంగణం అంత భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామ పరిధిలో అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీగండి చిత్తారమ్మ,శ్రీపెద్దమ్మల జాతర కన్నుల పండుగగా జరిగింది. జాతర సందర్భంగ ఉదయం అమ్మవార్ల పటం వేసే కార్యక్రమం, ఆ తరువాత అగ్నిగుండాలు తొక్కె కార్యక్రమం, ఆ తరువాత బండ్లు తిరగటం, బోనాల ఊరేగింపు అమ్మవార్లకు సమర్పించే కార్యక్రమాలు జరిగింది. జాతర సందర్భంగ అమ్మవారిల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. పొన్నాల్ గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడ ఈ జాతర సందర్భంగ విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. మహిళలు బోనాలు చేసి అదే విధంగ అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించటం జరిగింది. ఈ ఆలయం అటవీ ప్రాంతంలో ఉండటంతో ప్రత్యేకత ఉండి ప్రతి ఏటా నిర్వహించే జాతరలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనటం జరుగుతూ వస్తుంది. ఆలయ నిర్వాహకులు పటేకర్ గడ్డి రాజు ఆధ్వర్యంలో పొన్నాల్ గ్రామ పెద్దల సహకారంతో జాతర మహోత్సవం ఘనంగ జరిగింది. ఈ జాతర సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌లు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ జాతరలో వీరితో పాటు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్, గ్రామ మాజీ ఉపసర్పంచు గడ్డం రమేష్, గ్రామ మాజీ సర్పంచు బి.సుకన్యసత్యనా రాయణ గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణయాదవ్, ఎంసిపల్లి మండల మాజీ వైస్‌ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమలత, మాజీ సర్పంచులు దోసకాయల వెంకటేశ, నర్సింలు, రమేష్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శశిధర్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, బన్నీ, భాను, వెంకటేశ, వంశీ, నరేష్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ అమ్మవార్లను జాతర సందర్భంగ డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,సొసైటీ చైర్మన్ ఆర్.మదుకర్‌రెడ్డి, మండల నాయకులు పి.సతీష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. అదే విధంగ బిజెపి నాయకులు శ్రీకాంత్‌రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.



చిత్తారమ్మ,శ్రీపెద్దమ్మలను దర్శించుకున్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్,పలువురు నాయకులు

# రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

### 200వ వారం నిత్యపూలమాలలో వజ్రేశ్‌యాదవ్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగ అత్యంత ధృడమైనదని టీపీసీసీ ఉపాధ్యక్షులు-మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 200వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, డిఐసిసిఐ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ నర్రా రవికుమార్, ప్రొఫెసర్ ముత్తయ్యలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ భారతదేశంలో అంటరానితనం, అస్పృశ్యత, లింగం, మతం, కుల దురహంకార దాడుల సంస్కృతి ప్రజాస్వామిక విలువలు, మానవీయ విలువలు అనుభవిస్తున్న వారికి అంబేద్కర్ ఎల్లప్పుడూ తోడు ఉంటారని తెలిపారు. యువత అంబేద్కర్ ఆలోచనా విధానంకు అనుగుణంగా కుల, మతాల, ప్రాంతాల, లింగ వివక్ష లేకుండా ప్రబుద్ధభారత్ నిర్మాణానికి పాటుపడాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మేడ్చల్‌బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఆర్‌బిఐఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మా, మామిండ్ల చిత్తారియాదవ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, నానావత్ సురేశ్‌నాయక్, కపిలవస్తు బుద్ధ విహార్ ట్రస్ట్ బాలాజీ, నాయకులు డాక్టర్ మీసాల మల్లేశ్, గుండ్ల బాల్‌రాజ్, నత్తి మైసయ్య, కుర్రి మహేశ్, కడప ఈశ్వర్, ఇరిటం శ్రీనివాస్, కొరుబొతు నాగరాజు, వేముల గోవర్ధన్‌గౌడ్, బెల్లె బల్వంత్‌రావు, బొక్క సంజీవరెడ్డి, సార శ్రీనివాస్‌గౌడ్, బచ్చు ప్రమోద్‌గుప్త, మెరుగు నరేశ్‌గౌడ్, ఎం.ఎ.రహమాన్, శ్రీనివాస్‌రావు, మేకల నర్సింగ్‌రావు, మెట్టు గణేశ్‌యాదవ్, మీసాల రాజేశ్‌కుమార్, జి.సురేశ్, చింతకింది వేణుగోపాల్, ఎం.ఎ.ఫారూఖ్, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, నర్సింగ్‌రావు, అంజనేయులు, నరేందర్, జగన్, బాలనగర్ గణేశ్, వంశీ, నవీన్, చంద్ర, శ్రీను, వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, విష్ణు, ప్రవీణ్, అఖిల్, యాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు 200వ వారం పూలమాల వేసిన వజ్రేశ్‌యాదవ్ తదితరులు

## అండర్ పాస్ బ్రిడ్జి రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 9. ప్రభాతవార్త :** శివరాత్రి పండుగ సందర్భంగా ఈ నెల 25 వ తేదీ వరకు మేడ్చల్ పట్టణంలోని రైల్వే గేటు వద్ద నిర్మిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జి రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ బిజెపి నేతలు ఎంపీ ఈటల రాజేందర్‌ను కోరారు. పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయానికి శివరాత్రి రోజు భక్తులు అదికంగా వచ్చే అవకాశమున్నందున ఆలయానికి వెళ్లేందుకు బ్రిడ్జి నుండి దారిని సరి చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజ, నాయకుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన మేడ్చల్ నేతలు


**మేడ్చల్, ఫిబ్రవరి 9. ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి ఎంపీ రాజేందర్‌ను బిజెపి రూరల్ జిల్లా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్‌తో మేడ్చల్ మండల, మున్సిపల్ బిజెపి నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ నివాసానికి తరలివెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకుడు నందారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హంసరాణి, నాయకులు శ్రీకాంత్, ప్రేందాస్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణాగౌడ్, లక్ష్మణ్, అర్జున్, వంశీరెడ్డి, ఈశ్వర్, పుష్పరెడ్డి, హేమలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిశ్వాని కళాశాలలో పుస్తకాల ఆవిష్కరణ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

తూంకుంటలోని విశ్వవిశ్వాని కళాశాలలో అధ్యాపకులు రచించిన ఏడు పుస్తకాలను ఆవిష్కరించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ ప్రాంతంలోని విశ్వవిశ్వాని కళాశాలలో పుస్తకాల ఆవిష్కరణ, పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఘనంగ జరిగింది. విశిష్ట అతిథులు, నిర్వాహణ అధ్యాపకులను పుస్తక ప్రదర్శన ఆకర్షింపజేసింది. ఫైనాన్స్ మార్కెటింగ్ సప్లై, చైన్ మేనేజ్‌మెంట్, ఇన్సురెన్స్ బిజినెస్‌లా, ఇంగ్లీష్ లాంగ్వేజ్ బ్యాంకింగ్‌లకు సంబంధించిన పుస్తకాలను అధ్యాపకులు ఆవిష్కరించారు. విద్యార్థులు, పరిశోధకులు, నిపుణులకు సమగ్ర జ్ఞానం అచరణాత్మక అంతర్దృష్టులు, వాస్తవ ప్రపంచ ఉదాహరణలను పుస్తక ప్రదర్శన లక్ష్యాంగా పెట్టుకున్నాయని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించటానికి పుస్తకాలను అధ్యాపకులు రచించటం ఆకర్షణీయంగ మారింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల అధ్యాపక బృందం వారు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహాదీక్షను జయప్రదం చేయాలి
### -మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



**కొడంగల్,ఫిబ్రవరి 9ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గీలో సోమవారం నిర్వహించనున్న రైతు మహాదీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన కొడంగల్‌లో రైతు నిరసన దీక్ష సన్నాహక సమావేశంలో మాట్లాడారు.రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి చేసిన మోసాలపై కొడంగల్ గడ్డ మీదనే నిలదీసేందుకు గాను సోమవారం కోస్గీలో నిర్వహించే రైతు మహాదీక్షకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు.ఇందుకుగాను నియోజకవర్గ ంలోని కొడంగల్,కోస్గీ,బొంరాస్‌పేట్, దౌల్తాబాద్,దుద్యాల,గుండుమాల్,కొత్తపల్లి,మద్దూర్ తదితర మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మాజీ ఎంపీపీ కన్నం దయాకర్‌రెడ్డి,మధసుదన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**
తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా లంకల దీపక్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'ఇటీవల హర్యానాలో, నిన్న ఢిల్లీలో భారతీయ జనతా పార్టీని గెలిపించారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారిపై విశ్వాసంతో బిజెపిని ఆదరిస్తున్నారు. ఇక మిగిలింది తెలంగాణ రాష్ట్రం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అనేక రకాల హామీలిచ్చి, ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వైఫల్యం చెందింది. వచ్చే శాసనసభ ఎన్నికలకు ముందు మనమంతా సిద్ధంగా ఉండాలి. దానికంటే ముందు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలుంటాయి. ఈ ఎన్నికల్లో అహంకారపూరిత మజ్లిస్ పార్టీ కోరలు పీకి కాషాయ జెండా ఎగురవేయాలి. ఈసారి జీహెచ్ఎంసీలో వందకు వందసీట్లు గెలిపించుకునేలా బిజెపి శ్రేణులు కృషిచేయాలి' అని పిలుపు నిచ్చారు. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం హర్షనీయమన్నారు. ప్రజలను విభజించి, అనేక రకాలుగా మోసపూరిత హామీలిచ్చి మభ్యపెట్టి, చివరకు లిక్కర్ కుంబకోణానికి పాల్పడ్డ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించి పాతరేశారని అన్నారు. దేశంలో వరుసగా అనేక రాష్ట్రాల్లో బిజెపి విజయ దుందుభి మోగిస్తోందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రెండోసారి, మధ్యప్రదేశ్‌లో మూడోసారి, గుజారాత్‌లో ఆరోసారి, గోవాలో మూడోసారి అధికారంలోకి వచ్చామన్నారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించింది, కాషాయ జెండా రెపరెపలాడించేలా నరేంద్ర మోదీ పాలన అందిస్తున్నారని చెప్పారు. మన పక్కనున్న దేశాలు పాకిస్తాన్, బంగ్లదేశ్‌తో పాటు అమెరికా, యూకే, శ్రీలంక వంటి దేశాల్లో ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని అన్నారు. మన దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో స్థిరమైన ఆర్థిక వ్యవస్థతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ ఐదో స్థానంలో ఉందన్నారు. ప్రపంచంలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారిని అభ్యర్థిస్తున్నారని చెప్పారు. దీపక్‌రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో బిజెపిని ముందుకు తీసుకెళ్లాలని, అందుకు అందరు సహకరించాలని కోరుతున్నానని చెప్పారు. లంకల దీపక్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ, నేతలను సమన్వయ పరుస్తూ పార్టీని బలమైన శక్తిగా రూపొందిస్తానని చెప్పారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**
క్రీడలలో గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరిస్తూనే ఓటమి చెందితే పట్టుదలతో గెలిచే వరకు కృషిచేయడం గెలిస్తే దానికి కాపాడుకునేందుకు నిరంతర సాధన ముఖ్యమని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద అన్నారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(టస్మా) లిటరల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి, నర్సిరెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరితో కలిసి ఆయన పాల్గొని వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపు, ఓటమిలను సమానంగా తీసుకుని ముందుకు సాగే అవకాశం కేవలం క్రీడలలోనే విద్యార్థులు నేర్చుకునే అవకాశం వుందన్నారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టస్మ) రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలంలో అతిపెద్దక్రీడా మైదానంగా కుత్బుల్లాపూర్ గ్రౌండ్‌ను గుర్తించి విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు ఉపయోగపడేలా బహుకరించా లని విజ్ఞప్తిచేశారు. ట్రస్మా ఉపాధ్యక్షులు వనజ మాట్లాడుతూ హాట్రిక్ శాసనసభ్యులుగా ఎన్నికై టిఆర్ఎస్ అసెంబ్లీ విప్‌గా నియమించబడటం యావత్ తెలంగాణలోనే అత్యధిక మెజార్టీ గెలుపొంది గర్వపడేలా చేసిందని కొనియాడారు. అనంతరం టస్మా ప్రతినిధులు శాసనసభ్యులు కె.పి. వివేకానంద్‌ను ఘనంగా సత్కరించారు. సమా వేశంలో శ్రీవిద్య సంస్థల చైర్మన్ విశ్వనాథ్ చారి, కుత్బుల్లాపూర్‌కు చెందిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# "విద్యుత్"తో జరభద్రం..!

* ఎండాకాలం గోదాములు ఇళ్లల్లో జాగ్రత్తలు తప్పనిసరి * అదనపు లోడ్ పడకుండా ఏర్పాట్లు
* షార్ట్‌సర్క్యూట్ నివారణకు ముందస్తు చర్యలు * రెండేళ్లకోసారి విద్యుత్‌తీగల తనిఖీ చేయాల్సిందే



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
ఎండలు మండిపోతున్నాయి.. ప్రతి ఇంట్లో కూలర్లు, ఏసీల వాడకం ప్రారంభమైంది. తక్కువ ధరలకే మార్కెట్‌లో లభిస్తున్న ఏసీలు, కూలర్లు, ఫ్రిజ్‌లను వాడేందుకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ధర తక్కువగా ఉన్న విద్యుత్ పరికరాల వాడకంతో షార్ట్‌సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు ఎలక్ట్రికల్ నిపుణులు. వేసవి కాలంలో షార్ట్‌సర్క్యూట్స్ విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. మండుతున్న ఎండలకు మంటలు చెలరేగే అవకాశాలు ఎక్కువేనని, కాస్త జాగ్రత్తలు తీసుకుంటే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చునని విద్యుత్ శాఖ తనిఖీ అధికారులు తెలుపుతున్నారు. ఎండకాలంలో గోదాములు, ఆఫీసులు, ఇళ్లల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోల్సిందేనని పేరొ ్కంటున్నారు. వేసవిలో ప్రమాదాలు ఎక్కువ గా వాణిజ్య కే ంద్రాలు, దుకాణాలు, బహుళ అం తస్తులు, గోదాముల్లో జరుగుతుంటాయి. మాల్స్, షాప్స్ మూసివేసేముందు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఏటా ఇళ్లు, కార్యాలయాల్లో విద్యుత్ వైరింగ్ సిస్టమ్ లైసెన్స్ తీసుకున్న టెక్నీషియన ్లతో తనిఖీ చేయించుకుంటే ప్రమాదాలు నివారించవచ్చు. చాలావరకు ఏళ్లతరబడి విద్యుత్ తీగలు మార్చకుండా, స్విచ్‌బాక్స్‌లు పాతవే వాడుతుండటంతో షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదాలున్నాయని విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు.

**వైరింగ్‌లో జాగ్రత్తలు...**
విద్యుత్ వైరింగ్ చేయించేటప్పుడు పూర్తిగా ఐఎస్ఐ ప్రమాణాల సామాగ్రినే ఉపయోగించాలి. ఏవస్తువు వాడేందుకు ఎంత విద్యుత్ అవసరపడుతుందో తెలుసుకుని అందుకు అనుగుణంగా ఏర్పాటుచేసుకోవాలి. ఉదాహారణకు 10 యాంప్స్ విద్యుత్ వినియోగించేచోట 20 యాంప్స్ విద్యుత్ భారం పడే పరికరాలు ఉపయోగిస్తే తీగలు కాలిపోయే అవకాశం ఉంది. ఇళ్లల్లో, ఆఫీసుల్లో అవసరమైన మేరకు తగిన లోడ్ ఉన్న విద్యుత్ తీగలు ఉపయోగించాలి. నాసిరకం పరకరాలు వాడటం వల్ల విద్యుత్ వృధా అవుతుందని గుర్తించాలి. ఇన్సులేషన్ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఇంట్లో చిన్న వాణిజ్య భవనాల్లో న్యూట్రల్ పరికరాలకోసం సరిపడినంత ఎర్త్ ఎలక్ట్రోడ్ ఏర్పాటు చేసుకోవాలి. భూమిలోని తేమ, ఉష్ణోగ్రతపై ఎర్తింగ్ సిస్టమ్ ఆధారపడుతోంది. ఎండాకాలో రక్షణ పరికరాలు సరిగ్గా పనిచేయాలంటే ఎర్త్ ింగ్‌ను సరైన పద్ధతిలో ఉంచేందుకు నీరు దొడ్డు ఉప్పు ఉపయోగించాలి. గృహాలు, కార్యాలయాల్లో విద్యుత్ వాడేందుకు పిన్నులు, ప్లగ్‌లు, సాకెట్లను మాత్రమే ఉపయోగించాలి. ఒకే స్విచ్‌బోర్డ్‌కు ఎక్కువ ప్లగ్‌లు ఉపయోగించడంతో లోడ్ పెరుగుతుంది. ఇళ్లలో కొత్తగా విద్యుత్ ఉపకరణాలు పెట్టేందుకు అవసరమైన కనెక్టడ్ లోడ్ ఉందో లేదో చూసుకోవాలి. అందుకు తగినట్లు వైరింగ్ ఏర్పాటు తర్వాతే ఏసీలు, వాటర్స్ హీటర్స్, మైక్రో ఓవెన్ ఇతర ఎలక్ట్రిల్ వస్తువులు ఉపయోగించాలి.

**లోడ్‌కు తగ్గట్టు విద్యుత్‌వాడకం ఉండాలి..**
-విద్యుత్ కనెక్షన్ ఉన్నచోట లోడ్ అనుమతి వరకే వినియోగించాలి. పాత విద్యుత్ తీగలున్నా లోడ్ పెరిగితే విద్యుత్‌ప్రమాదాలకు ప్రమాదం ఉంటుంది.
-విద్యుత్ వైర్లు ఎండలో లేకుండా చూసుకోవాలి. ఎండ వేడికి తీగలపై ఉన్నరబ్బర్ మెత్తబడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.
-గృహాలు ఆఫీసుల్లో విద్యుత్ పనులు లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్‌తో చేయించుకోవాలి. తరుచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి.
-ఎర్తింగ్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. ఏదైనా షార్ట్‌సర్క్యూట్ జరిగితే ఎర్తింగ్ ఉండటం వల్ల ఎంసీబీ ట్రిప్ అవుతుంది.
-విద్యుత్ వైరింగ్‌ను 4.చ.మిల్లీమీటర్ మందం కలిగిన తీగలు, విద్యుత్ స్విచ్ బాక్స్‌లు మాత్రమే వినియోగించుకోవాలి.
-అతుకులు లేని విద్యుత్‌తీగలు వాడాలి. అతుకులు గల విద్యుత్‌తీగలు వాడితే విద్యుత్ సరఫరాలో భారం పెరిగినప్పుడు స్పార్స్‌వచ్చి విద్యుత్

# ఔటర్ రోడ్స్..డేంజర్ స్టంట్స్..!

## రింగ్‌రోడ్డుపై కార్ రేసింగ్.. సిసి టివి కెమెరాలలో రికార్డు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ఓఆర్ఆర్‌పై రాత్రి వేళ ఆకతాయిల హల్‌చల్ సృష్టిస్తున్నారు. కార్ రేసింగ్, స్టంట్లు నిర్వహిస్తూ సాధారణ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో మరో సారి కార్ రేసర్లు రెచ్చిపోయారు. శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఆదివారం తెల్లవారుజామున కొంత మంది యువకులు కార్లతో రేసింగ్‌లు, స్టంట్‌లు చేయడం ఆ ప్రాంతంలోని సీసీటీవీ కెమె రాలో రికార్డ్ అయ్యాయి. ఈ యువకులు ఓఆర్ఆర్ పై వేగంగా కార్లు నడిపించి, ఆపై ఒక్కసారిగా వాటిని ఆపి గింగిరాలు తిప్పారు. ఇలా ఉన్నచోటే కార్లను పలుమార్లు రౌండ్‌గా తిప్పుతూ హంగామా సృష్టించారు. కార్ రేసింగ్ కారణంగా ఓఆర్ఆర్‌పై ప్రయాణిస్తున్న ఇతర వాహనదారులకు పెద్ద ఇబ్బం దులు ఎదురయ్యాయి. వీరి స్టంట్‌లు సీసీ టీవీ ఫుటేజీలో రికార్డ్ అవడంతో, ఆ ఫుటేజీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
శంషాబాద్ ఆర్‌జీఐఏ సీఐ బాలరాజు ఈ వీడియో ఆధారంగా రేసింగ్‌కు పాల్పడిన యువకులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. అయితే, ఓఆర్ఆర్‌పై పెట్రో లింగ్ తగ్గిపోవడంతో ఇలాంటి రేసింగ్‌లు తిరిగి మొదలైనట్లు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.
ఈ సంఘటన ఆందోళన కలిగించడంతో అధి కారులు స్పందించి, రౌడీ అటగాళ్లను అడ్డుకునేం దుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.


గోదాంలో ఎగిసి పడుతున్న మంటలు

# కుర్చీల గోదాంలో అగ్ని ప్రమాదం

## రూ. 10 లక్షల ఆస్తి నష్టం

**మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆదివారం కాటేదాన్ పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. పది లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు వెల్లడించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పైడినాయుడు కథనం ప్రకారం... రింకుజైన్ సెలూన్స్ కుర్చీల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. కాగా కాటేదాన్‌లోని పారిశ్రామికవాడలో సెలూన్స్ కుర్చీలు విక్రయించే గోదాం రింకు జైన్‌కు ఉంది. గోదాంలో సెలూన్స్ కుర్చీలు, ఇతర వస్తువులు ఉన్నాయి. ఆదివారం సెలవు కావటంతో గోదాం మూసి వేసి ఉంది. ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారి గోదాం నుంచి మంటలు రావటంతో ఎదురుగా నివాసం ఉంటున్న కార్మికులు ఈ విషయాన్ని యజమాని రింకుజైన్‌కు తెలిపారు. సెలూన్స్ కుర్చీ కింద ఉన్న స్పాంజ్ వల్ల మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వటంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక ఇంజన్లు రప్పించి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో దాదాపు పది లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని, ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని ఎస్ఐ పైడినాయుడు వెల్లడించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు మృతి

**మలక్‌పేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... న్యూ మలక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ మోయిన్‌ఖాన్(60) ఆదివారం తెల్లవారుజామున చాదర్‌ఘాట్ చమాన్ వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. దీంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.
**మరో సంఘటనలో...** ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సయ్యద్(45) మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ మెయిన్ గేట్ వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు చాదర్ ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# మరణంలోనూ ఐదుగురికి ప్రాణం పోసిన డాక్టరమ్మ



**నార్సింగి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తాను మరణించినా..ఐదుగురికి కొత్త జీవితాన్ని ప్రసాదించింది ఆ డాక్టరమ్మ. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డాక్టర్ భూమిక బ్రేయిన్ డెడ్ అయింది. తను చనిపోతూ మరో..ఐదుగురికి ప్రాణంపోసి, తను నిజమైన డాక్టర్‌నని మరణంలోనూ రుజువు చేసుకుంది భూమిక..ఎంతో భవిష్యత్తు ఉన్న తమ బిడ్డ ఇలా అర్ధాంతరంగా తనువు చాలించిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతూనే, భూమిక అవయవాలను దానం. చేశారు. కుటుంబ సభ్యులు, వైద్యులు అందరూ భూమిక మృత దేహానికి "సెల్యూట్" చేశారు. హైదరాబాదులోని బాచుపల్లి ప్రాంతానికి చెందిక జశ్వంత్(24), ఎల్,బి.నగర్ కు చెందిన భూమిక (24) ఇద్దరూ కామినేని ఆసుపత్రిలో హౌస్ సర్జన్ లుగా పని చేస్తున్నారు. 31.జనవరి 2025న రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలో జరిగిన తమ స్నేహితుల పెళ్లికి వెళ్లారు. తిరిగి ఈ నెల ఒకటవ తేదీన తెల్లవారుజామున, తమ కారులో హైదరాబాదుకు వస్తుండగా ఖానాపూర్ వద్ద వేగం అదుపు తప్పి డివైడర్ ను ఢీకొన్నారు. ఈ సంఘటనలో జస్వంత్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. తీవ్రంగా గాయపడ్డ భూమికను పోలీసులు చికిత్స కోసం కాంటినెంటల్ ఆసుపత్రి కి తరలించారు. వారం రోజులుగా చికిత్స పొందిన భూమిక బ్రేయిన్ డెడ్ అయ్యింది. ఈ విషయం ను వైద్యులు ఆమె లివర్, కిడ్నీలు, గుండె, లంగ్స్‌ను ఐదుగురికి అమర్చేందుకు వైద్యులు నిర్ణయించారు. ఆమె కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు పెద్దమనసుతో తమ బిడ్డ అవయవాలను .. ఐదుగురి ప్రాణాలు నిలబెట్టాలని అవయవ దానం చేశారు... ఈ చర్యకు వైద్యులు, స్థానికులు కుటుంబ సభ్యులను అభినందించారు. పుట్టెడు దుంఖం లోనూ ఔదార్యం చూపిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చిన డాక్టరమ్మ కుటుంబ షభ్యులకు సెల్యూట్ అంటూ ఆర్టీసి ఎండి సజ్జనార్ ట్వీట్ చేశారు.

# ఎముకల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్



నెక్లెస్ రోడ్డులో ఆర్థోపెడిక్ వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**బేగంపేట ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**
ఎముకలు బలంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారంపై వైద్యులను అడిగి తెల్సుకోవాలని, ఎముకల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో మూనోట్ హెల్త్ కేర్ ఫౌండేషన్, సంస్కృతి బిజినెస్ సొల్యూషన్స్‌తో కలిసి జలవిహార్ నుంచి నిర్వహించిన 3కే, 5కే, 7కే ఆర్థోపెడిక్ వాక్‌థాన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ముఖ్యంగా ఎముకలకు సంబంధించి సమస్యలపై పరిక్షలు చేయించుకోవలని సూచించారు. ఎముకలు బలంగా లేకపోవడంతో చిన్న చిన్న ప్రమాదాలకు కాళ్లు, చేతులు విరిగిపోతున్నాయన్నారు. డాక్టర్ ప్రదీప్ మూనోట్, శిల్పమునోట్, కార్యక్రమం నిర్వహిస్తున్న ముంబైకి చెందిన స్వచ్ఛంద సంస్థ ఎస్‌బిఎస్‌కి మంత్రి పొన్నం అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్థోపెడిక్ పై అవగాహన కల్పిస్తున్నారన్నారు. దీని ద్వారా మరో 50మందికి చెప్పి అవగాహన కల్పించాలన్నారు. తాము గత నెలలో రహదారి బధ్రతపై అవగాహన నెల చేసామన్నారు. దాని వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించామన్నారు. ఇది కూడా అలాంటి కార్యక్రమమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలియజేసారు. ఈ వాక్‌థాన్‌లో పరిశ్రమలు వాణిజ్యం మరియూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ విద్యార్థులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం సైకాజిస్టుల కౌన్సిల్ ఏర్పాటు చేసేవరకు ఉద్యమిస్తాం : రాంచందర్

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో సైకాలజిస్ట్స్ కౌన్సిల్‌ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ డిమాండ్ చేశారు. కౌన్సిల్ ఏర్పాటు చేసేంతవరకు అసోసియేషన్ సైకాలజిస్టులు ఐక్యంగా పోరాడతారని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా సైకాలజిస్టుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. సైకాలజిస్టులు కలిసి పోరాడితే సాధ్యం కానిదంటూ ఏది లేదన్నారు. సమాజానికి ఉపయుక్తమైన సేవలను సైకాలజిస్టులు అందించాలని, ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షల సమయం జరుగుతున్నందున విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టాలని సూచించారు. అలాగే సమాజంలోని మానసిక రుగ్మతుల నివారణకు కూడా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు శ్రీపూజ, ఎ.సుధాకర్, డా.వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు, రోజారాణి, రోజా, సతీష్, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పిఇటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకుల విద్యా సంస్థల్లో పనిచేస్తున్న పిఇటీలు విద్యార్థులను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వారిపైనే ఉందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ సంక్షేమ గురుకుల స్కూల్స్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వానికి పిఇటీలు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడే విధంగా పిఇటిలు అంకితాభావంతో పనిచేయాలని, గురుకుల విద్యార్థులను అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉంచాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1600 పిటిటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అధికార పార్టీలో ఉండి నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న నాయకుడు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి చట్ట సభలలో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తాను నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటి చేస్తున్నానని భారీ మెజార్టితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జెఎసి చైర్మన్ నీల వెంకటేష్, బిసి నాయకులు వేముల రామకృష్ణ, జిల్లపల్లి అంజీ, అసోసియేషన్ నాయకులు సైదులుగౌడ్, పర్వతాలు, పి.సుచేత, రుషికేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాల, మాదిగ ప్రజాప్రతినిధులకు క్రీమిలేయర్ వర్తింపజేయాలి

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ




మాట్లాడుతున్న పబ్బతి శ్రీకృష్ణ

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
మతోన్మాద బిజెపి సుప్రిం కోర్టు ద్వారా తీసుకు వచ్చిన ఎస్సీ వర్గీకరణను సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేయడాన్ని మాల మహానాడు జాతీయ కమిటీ తీవ్రంగా ఖండించింది. అసెంబ్లీలో క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకించిన మాల, మాదిగ ప్రజా ప్రతినిధులకు క్రిమిలేయర్ వర్తింపు జేయాలని, అలాగే మాల, మాదిగలను ఓసిల జాబితాలో చేర్చాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ చెప్పు చేతుల్లో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, తాము గతంలోనే ప్రకటించడం జరిగిందని, జనాభా లెక్కలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయంలో బయటపడిందని ఆరోపించారు. ఇవి ప్రభుత్వ లెక్కలు కాదని, రెడ్లు రాసిచ్చిన లెక్కలని మండిపడ్డారు. అందుకే బిసి, ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కల్ని లక్షల్లో తగ్గించి అగ్ర కులాల వారిని పెంచుకున్నారని ఆయన విమర్శించారు. క్రిమిలేయర్‌ను వ్యతిరేకించిన వారు వర్గీకరణను కూడా వ్యతిరేకించాలని, రాజకీయ లబ్ధికోసం వర్గీకరణకు మద్దతు ఇచ్చి క్రిమిలేయర్ ను వ్యతిరేకించడం సమంజసం కాదన్నారు. వర్గీకరణ చేసి మాలలను శత్రువులుగా చూపించిన రాజకీయ పార్టీల నాయకులు, పార్టీలపై ఎన్నికల్లో ఓడించడమే కాకుండా భౌతికంగా దాడులు చేయడానికి మలాలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు సంకి ప్రసాద్, కిషన్, తలారి సురేష్, గాలి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

## ఎంపి ఈటల రాజేందర్



ముగింపు వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, గడ్డం సాయికిరణ్ తదితరులు

**రామంతాపూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**
విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 6వ ఆగమ్మ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ -2025 ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హజరై ప్రసంగించారు. విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు సత్యసాయి విద్యా సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్న సత్యసాయి విద్యా సంస్థలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విద్యా సంస్థల చైర్మన్ గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఆగమ్మ మెమోరియల్ క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కింగ్స్ గ్రామర్ స్కూల్ మధుసూధన్‌రెడ్డి, ఈటల భద్రయ్య, జయసార్, స్కూల్ చైర్మన్ గడ్డం సాయికిరణ్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేష్, గడ్డం వెంకటసాయి, శంకర్, హనుమంతరావు, ధనలక్ష్మి, శివపద్మ, శైలజ, నాగరాజు, మల్లయ్య, పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కరపత్రం విడుదల

**కొందుర్గు ఫిబ్రవరి 9. ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఈనెల 23 నుంచి నిర్వహించే కుంగుపు కరాటే పోటీలను పో విజయవంతం చేయాలని కుంగుపు కరాటే సంఘం జిల్లా అధ్యక్షులు రాజేష్ పటేల్ విద్యార్థులను కోరారు. ఆదివారం జీఎం పటేల్ ఫంక్షనల్ ఫంక్షనల్ ఆవరణలో కరాటే పోటీలకు సంబంధించిన పోస్టల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నాయకులు ఎదిర రామకృష్ణ, పటేల్ ప్రవీణ్, శేకర్ గౌడ్, కుంగుపు మాస్టర్లు జిల్లెల్ల రమేష్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు 5 లక్షలు మంజూరు



**కేశంపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** మండల పరిధిలో ని బోదునం పల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని బోదునం పల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నీల పాండు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి 5లక్షల రూపాయలు మంజూరు చేయించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నీల పాండు, పిప్పళ్ళ శేఖర్ భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా నీల పాండు, పిప్పళ్ళ శేఖర్ లు మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కట్టుబడి ఉంటారాని ఎస్సి కమ్యూనిటీ భవనం నిర్మాణంతో ఆ సమస్య తిరినట్లు వాళ్ల తెలిపారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శంకర్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాల కిష్ట లింగారెడ్డి, పిప్పల శేఖర్, చాకలి బాలరాజు, మాజీ వార్డు సభ్యు డు తర్ర హరేందర్, దోమ హరికుమార్, దోమ యాదయ్య, తుడుం మల్లేష్ కావాలి రాంచంద్రయ్య,కొనాయిపల్లి లక్ష్మయ్య, దోమ చెన్న య్య, లింగయ్య, దోమ యాదయ్య, నరసింహ, చెన్నయ్య, ఇమ్మిడి లక్ష్మయ్య, ఎన్నం కృష్ణారెడ్డి, గొరిగె నరసింహ, బంగారు వెంకటయ్య, చాకలి మల్లేష్, గొరిగే కోటేశ్వర్, పిప్పళ్ళ గణేష్, బుడుగు కుమార్, గ్రామస్తులు యువకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కేశంపేట ఫిబ్రవరి 9 ప్రభాత వార్త** కేశంపేట మండల మండల పరిధిలో గల కొండారెడ్డిపల్లి మరియు పోమాల్ పల్లి రెండు గ్రామాల శివారుల లో నీ గుట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆదివారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్ పోమాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య, షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ గ్రామ అధ్యక్షులు దర్శన్ దేవాదాయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి, బండ మల్లేష్, గ్రామ పెద్దలు శ్రీనివాస రావు, గుబ్బ అశోక్ గారు, శ్యాం కుమార్ గారు మల్లేష్ గౌడ్, కుమ్మరి, కానం నర్సింలు గౌడ్ వీరమల్ల అనిల్ కుమార్, ఏర్పుల లింగం, యువ నాయకులు కుమ్మరి కరుణాకర్, వట్టేల లింగం, సూరం శ్రీనివాస్, మ్యావిళ్ళ రమేష్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడా రంగాల్లో యువత ముందుండాలి

**బిఆర్ఎస్ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్**



**కేశంపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** నేటి యువత విద్యతోపాటు క్రీడా రంగాలలో ముందుండాలని అన్నారు బి ఆర్ ఎస్ యువ నాయకుడు కాణం ప్రేమ్ కుమార్ గౌడ్. కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులు కె అరుణ్తేజ, పి చరణ్, ఎస్ జస్వంత్, ఎన్ నందు, ఈ నలుగురు ఈనెల 10 11వ తేదీలలో నల్గొండలో నిర్వహించే అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కు రంగారెడ్డి జిల్లా టీం తరఫున ఆడేందుకు ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్లో జిల్లా స్థాయిలో ఆడేందుకు ఎంపికైన యువకులను ప్రేమ్ కుమార్ గౌడ్ అభినందిస్తూ ఖర్చుల నిమిత్తం యువకులకు 10,000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించి ఇంకా ఉన్నత శిఖరాలకు మీరు చేరాలని కన్న తల్లిదండ్రులకు పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కంచుకోట దశరత్, పల్లె లింగం, కాణం ఉదయ్ గౌడ్, మాధవ్, పల్లె భాస్కర్, శ్రీశైలం యాదవ్, సురేష్ యాదవ్, ఆసిఫ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఎంపిటిసిల ఓటర్ల జాబితా

**శామీర్‌పేట ఎంపిడిఓ మమతాబాయి**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసిలకు సంబంధించి ఓటర్ల జాబితాను ప్రజల సమాచారం కోసం అందుబాటులో పెడుతున్నట్లు శామీర్‌పేట మండల ఎంపిడిఓ మమతాబాయి పేర్కొన్నారు. ఈ నెల 10న సోమవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసిల ఓటర్ల జాబితా అందుబాటులో ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

## ఫిట్స్ రావటంతో బురదలో పడి వ్యక్తి మృతి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** కేశవరంలో ఓ కూలి పొలంలో పనిచేయటానికి వెళ్లిన కూలికి అకస్మాత్తుగా ఫిట్స్ రావటంతో బురదలో కింద పడి మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం కేశవరం గ్రామానికి చెందిన తప్పెట్ల రాములుకు చెందిన పొలంలో పనిచేయటానికి వెళ్లిన లేబర్ పేరు బొగ్గుల గణేశ్ (32)కు అకస్మాత్తుగా ఫిట్స్ రావటంతో కింద బురదలో పడటంతో ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## క్రమశిక్షణ సమన్వయంతో పనిచేయాలి

**మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి**

**యాచారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు క్రమ శిక్షణ సమన్వయం తో సమిష్టిగా పని చేస్తూ అధిక స్థానాలను గెలుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై ప్రక్కన ఉన్న సాయి శరణం గార్డెన్ లో బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చభాష అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సంద్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీ ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వం క్రమశిక్షణ కు మారు పేరు అని అన్నారు. ఒక్క పిలుపు ఇవ్వగానే ఇంత మంది నాయకులు కార్యకర్తలు హాజరు కావడం సంతోష కరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ తోటిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు వర్త్యావత్ రాజు నాయక్, రమావత్ జగదీష్ నాయక్, హబీబుద్దీన్, బండిమీద కృష్ణ, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ కారింగ్ యాదయ్య, శంకర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు శశికళ, స్వరూప, కలమ్మ, నాయకులు బీ ఆర్ఎస్ యూత్ నాయకులు కాజు మొహమ్మద్, మండలి గోపాల్, సంగం రాజు పాల్గొన్నారు

## జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**కడ్తాల్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో గిరిజన సేవాలాల్ సేన సంఘం భవనంలో గిరిజన సేవ లాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్, గిరిజన సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో"శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ , నేనావత్ బిక్య నాయక్, సభావత్ బిచ్యానాయక్, మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే సేవాలాల్ 286వ జయంతి వేడుకలను. కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్యనాయక్ , హిరాసింగ్, జోహార్ లాల్, శంకర్ నాయక్, బిక్కు నాయక్, శ్రీను, పాండు, హరిలాల్, వినోద్, తులసీరామ్, రాజు, కిషన్, లక్ష్మణ్, తులసి, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గున్‌గల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యాచారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** యాచారం మండల పరిధిలోని గున్‌గల్ ఉన్నత పాఠశాల 200001 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం గడ్డ మల్లయ్య గూడ లోని లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని 24 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉదయం నుండి సాయంత్రం వరకు కబుర్లతో ఆటపాటలతో ఆనందంగా గడిపారు. వచ్చే సంవత్సరం 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని జె వేణుగోపాల్, అవ సురేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు అనంత రెడ్డి, ప్రకాష్, రామ్మూర్తి, నరసిం హారెడ్డి, ఆంజనేయులు, రఘు, కులశేఖర్,సాలయ్య పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహబూబ్ సుభాని,ఖాజా బందనావాజ్ దర్గా ఉర్సు ఉత్సవాలు



దర్గను దర్శించుకుంటున్న భక్తులు

**పూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లిలో మహబూబ్ సుభాని,ఖాజా బందనావాజ్ దర్గ ఉర్సు ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి.గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు ఖవాలి,కందుర్గ కార్యక్రమాలు నిర్వహించారు.శుక్ర,శనివారాల్లో గంధం,దీపం వెలిగించుట కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా వికారాబాద్,రంగారెడ్డి జిల్లాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని దట్టీలు,పూలమాలలు అందజేసి ఊదు,బెల్లంతో మహబూబ్ సుభాని,ఖాజా బందనావాజ్ దర్గలకు ఫాత్యా ఇచ్చి మ్రొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు దర్గా కమిటీ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.దర్గా ఆవరణలో స్వీట్లు,బొమ్మలకు సంబంధించిన పలు రకాల దుఖాణాలు వెలిశాయి.ఈ కార్యక్రమంలో కృషిరత్న అవార్డు గ్రహిత సిహెచ్ నర్సింహ్మ,శంషోద్దీన్, ముస్తఫా,అలీం,బాబుమియా,అన్వర్,జాహంగీర్,యిసూఫ్,మహ్మద్,అన్వర్,సత్తార్,నసీర్‌మియా,ఖాదర్‌పాషా,సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉత్సవంలో పాల్గొన్న నాటి ప్రధానోపాధ్యాయులు వై.నాగేశ్వర్‌రావును, పలువురు ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం, సిల్వర్ జూబ్లీ (25ఏళ్లకు) ఉత్సవాన్ని ఘనంగ కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట్ గ్రామ పరిధిలో ఉన్న లియోనియాలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉత్సాహంగ, ఉల్లాసంగ ఆనందోత్సావాల మధ్య ఘనంగ జరిగింది. పూర్వ విద్యార్థులు నాటి ప్రధానోపాధ్యాయులు వై.నాగేశ్వర్‌రా వును, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, అనురాధ, లలిత, పద్మ,రవి, డి.కృష్ణ, బి.శ్రీరాములు, కె.జనార్ధన్‌చారిలను నాటి పూర్వ విద్యార్థులు ఘనంగ సన్మానించి అభినందించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీమ సమ్మేళనంలో సుమారు 80మంది వరకు పూర్వ విద్యార్థులు ఒకే వేధికపై కలిసి నాటి హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో పాల్గొని ఉత్సాహంగ, సంతోషంగ గడిపి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవటం, పరిచయాలు చేసుకుని ఆనంద గడిపారు. ఆయనతో పాటు నాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, తదితరులు.

## గ్రామ దేవతల ఆశీస్సులతోనే గ్రామాలు సురక్షితం

**ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి**

**షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 9, (ప్రభాత వార్త) :** ఏ గ్రామమైన బాగుండాలన్న గ్రామ ప్రజలు సురక్షితంగా ఉండాన్న గ్రామ దేవతల అనుగ్రహంతోనే సాధ్యమవుతుందని, గ్రామాలు చల్లంగా ఉండేలా గ్రామదేవతలు అనుగ్రహిస్తారని ఉమ్మడి పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం కందివనం గ్రామంలో నిర్వహించిన మైసమ్మ, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పురోహితులు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని ఆశీర్వాదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శివజ్యోతి, పార్టీ ప్రెసిడెంట్ శంకరయ్య గౌడ్, జనార్దన్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అమ్రునాయక్, శివశంకర్, రమేష్ ముదిరాజ్, ఆంజనేయులు, పెంటయ్య, వెంకట్ రెడ్డి, దానని రాజు, వెంకటేష్, రాజు, నాగరాజు, రవి కుమార్, కృష్ణ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, సత్య నారాయణ వెంకటేష్, శ్రీనివాస్, లింగం, సురేష్ కుమార్, బాల్ రాజ్, శ్రీశైలం, గుట్ట రాజు, అనుమర్రి రాజు, సుధీర్, మధు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



నందిగామ ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో ఆదివారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మాణం చేపడుతున్న సీసీ రోడ్డుకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నాయకుడు నీలం మధు, మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, బొమ్మగల నర్సింలు, శివగల్ల సుమన్, అంతయ్య, ఎర్రగారి రమేష్, జాంగారి రాములు తదితరులు ఉన్నారు.

## ఎల్లమ్మ తల్లికి పూజలు చేసిన సదర్ శీను



ఎల్లమ్మ రాళ్లలో అమ్మవారికి పూజలు చేస్తున్న సదర్ శ్రీను.

**(నందిగామ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త)** నందిగామ మండల కేంద్రంలోని కాలనీలో సుమారు 20 కి పైగా వీధి దీపాలను మండల సదరు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలకు బిగించారు. ఎల్లమ్మ రాళ్ల కాలనీలో, గ్రామంలో ఆయా కాలనీలో విద్యుత్ దీపాలను అమర్చిన సదర్ సీనును పలువురు అభినందించారు. అనంతరం ఎల్లమ్మ తల్లికి పూజలు చేశారు. వేడుకల్లో వంకాయల శ్రీనివాస్ రెడ్డి, బాలక్రిష్ణ యాదవ్, కరుణాకర్ రెడ్డి రాకేష్ రెడ్డి బాల్రెడ్డి ప్రవీణ్ యాదవ్ కమ్మరి శ్రవణ్, సురేష్ ,వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** దేశంలో ఏ రాష్ట్రంలో కూడ కుల గణన జరగలేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణనతో సామాజిక న్యాయం జరుగుతుందని, అలాగే 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సైతం సుప్రీంకోర్టు తీర్పు అనంతరం వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటుతో దళితులు అందరికీ న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన అసెంబ్లీలో ఆమోదం పొందిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ఆధ్వర్యంలోనందిగామ మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ జరిగిన కాంగ్రెస్ సంబరాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతుందని చెప్పారు. దేశంలో సుదీర్ఘ కాలం తర్వాత కుల గణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అది కాంగ్రెస్ అజెండాలో భాగమన్నారు. మాజీ ఎంపీపీ ఏం శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ నేత జిల్లెల్ల రామ్ రెడ్డి, కాంగ్రెస్ యువనేత అందే మోహన్, డైరెక్టర్ సి మల్లేష్, కొత్తూరు కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, సీతారాం,బుయ్యని వీరేందర్ గౌడ్, గుండాల వేణుగోపాల్, బుగ్గ నరసింహులు, కుందారం వెంకట్ రెడ్డి,బుగ్గ శ్రవణ్, గడ్డం జంగయ్య, చికుర్తి సుదర్శన్, జ్ఞానేశ్వర్, ఉమ్మెత్తల అంతయ్య, రాధకృష్ణ,శివ గళ్ళ సుమన్, తడకల జంగయ్య , సి మల్లేష్ పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య**

**కేశంపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా మేము ఉంటామని అన్నారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య. కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త శ్రీనాథ్ తండ్రి జంగయ్య మూడు రోజుల క్రితం ఉరి వేసుకుని మృతి చెందాడు. గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యకర్త శ్రీనాథ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించి భారతీయ జనతా పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుందని మీకు ఇలాంటి కష్టం వచ్చినా పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని కార్యకర్త కుటుంబానికి భరోసనిచ్చారు. భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక, మాజీ మండల అధ్యక్షుడు రోల్లు రఘురాం గౌడ్, బిజెపి నాయకులు లెంకపోతుల మధుసూదన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తట్టేపల్లి నరసింహ, పద్మ కృష్ణయ్య ముదిరాజ్, మహేష్, కుక్కల సురేష్, సురమోని పర్వతాలు , రొయ్యల శేఖర్ ముదిరాజ్, కోళ్ల విష్ణువర్ధన్, సురమోని బాలరాజ్ ముదిరాజ్, రాజు, అశోక్ కుమార్, రమేష్, పవన్, సత్తయ్య, రాఘవేందర్, పాల్గొన్నారు.



మాట్లాతున్న పాలమాకుల జంగయ్య

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**కొందుర్గు. ఫిబ్రవరి 9, (ప్రభాత వార్త) :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆరోపించారు. మండల పరిధిలోని మహదేవ్పూర్ గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి భాగాల నరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా , వెనుకంజ వేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పు చేసిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అని ఆయన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. ఆ అప్పులకు వడ్డీ కడుతున్నాము అని అందుకే పథకాలు అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని అనడం ఇంతవరకు సమంజసం ఆయన నిలదీశారు. సంక్షేమ పథకాల అమలు కోసం పోరాటం చేసేందుకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు టంగుటూరి నరసింహారెడ్డి, బుద్ధుల జంగయ్య, మండల నాయకులు మచ్చ కృష్ణ, రేణమ్మ, జంగయ్య, వెంకటయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో యువత కీలకపాత్ర పోషించాలి

**సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 09) :** రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత కీలకపాత్ర పోషించాలని సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి పిలుపునిచ్చారు. యువత మాకెందుకులే అని నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గ్రామాభివృద్ధికి సహకరించాలని, వీలైతే యువత గ్రామాల్లో ఎన్నికల్లో పోటీచేసి మంచి నాయకత్వాన్ని ఇవ్వాలని, లేదంటే సామాజిక బాధ్యత గల యువతగా మీ బాధ్యతను నిర్వహించాలని సూచించారు. యువత సామాజిక మాధ్యమాల ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలను బయటపెట్టి ఓటర్లకు అవగాహన కల్పించి, సమస్యల పరిష్కారం దిశగా ముందుడుగు వేయాలని తెలిపారు.

## బిజెపి గెలుపు పై సంబరాలు



హకీంపేట్ ప్రధాన కూడలిలో సంబరాలు చేసుకుంటున్న బిజెపి శ్రేణులు

**దుద్యాల్,ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలవడంతో దేశవ్యాప్తంగా సంబరాలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని హకీంపేట్ గ్రామ ప్రధాన చౌరస్తాలో టపాకాయలు కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ ఆదివారం బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, ఢిల్లీలో బిజెపి గెలవడం చాలా ఆనందంగా ఉందని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా పార్టీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, బాలకృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**దుద్యాల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 బ్యాచ్ విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, రెండు దశాబ్దాలు గడిచిన అందరం స్నేహితులం కలువాలనే ఉద్దేశంతో ఆత్మీయ సమ్మేళన వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 21 సంవత్సరాల క్రితం పదవ తరగతి పరీక్షలు వ్రాసి కొందరు పై చదువుల కొరకు వేరువేరు పట్టణాలకు, మరికొందరు జీవనాధారం కోసం ఏదో పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. కొందరు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగం చేస్తున్నారు. మరికొందరు వ్యాపార రంగాల్లో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. మరికొందరు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. చాలా సంవత్సరాల తర్వాత దాదాపు అందరూ స్నేహితులు కలవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాడు బోధించిన ఉపాధ్యాయులు కృష్ణయ్య, శ్రీశైలం, ప్రభాకర్ రావు, ప్రమీలాదేవి, సిద్దు మల్లేష్ హాజరై పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనంతరాములు, సురేష్, బాల్‌రాజ్, రమేష్, గోవర్ధన్, శేఖర్, మోహన్, మల్లేష్, శ్రీనివాస్, బసప్ప, అశోక్, సుజాత, గంగమ్మ, పుష్పలత, విజయలక్ష్మి, జ్యోతి, అనిత, మంగమ్మ, స్రవంతి, రామకృష్ణ పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL**

**O.S. No: 38 OF 2025**

BERVEEN:
**Smt. Meedhal Nagamani and others** ...Plaintiffs.

And

1. **The Tahsildar,** Alwal Mandal, Medchal-Malkaigiri District.
2. To,
**All concerned.** ...Defendant

**PUBLIC NOTICE**

Please take notice that the Plaintiff **Smt Meedhal Nagamani and others** have filed the above suit against the Defendants, Vide **O.S. No: 38/2025** on the file of the above said Hon'ble court to declare plaintiff's as legal heir of **Late MEEDHAL SHYAM** S/o Late M. BALRAM in respect of the property i.e open plot bearing No.127, admeasuring 200.0 Sq.yards, or 167.2 Sq.mtrs in Survey No.8, 10, 11, 12 and 13 in Vivekananda Nagar Colony, situated at Girmapur Village, Medchal Mandal, Medchal-Malkajgiri District and the said suit stands posted on **24-02-2024**, if any person having any objection in granting said relief may appear before this Hon'ble court on **24-02-2025 at 10.30 A.M** either in person or through Advocate failing which the matter will be heard and decide as exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//

**Sri. G GOPAL, Advocate**
#H.No: 9-88/1, Hakimpet, Shamirpet (M), Medchal-Malkajgiri Dist-500078. **Cell: 9666085656**
**ggopal.adv@gmail.com**



**PUBLIC NOTICE**

ఇందుమూలముగా తెలియ చేయునది ఏమనగా **Smt. T. Nirmala** W/o Late T. J. Jayanth, R/o Habsiguda, Tarnaka, Hyderabad. మరియు ఇతరులు **Sri Ambothu Seetha** S/o Dharma, Smt. Ambotha Kousalya W/o Ambothu Seetha, R/o: 7-130, Ambothu Tanda, Mandal Manchaal, Rangareddy District. గార్ల నుండి సర్వే నం. 301/A/1/1 (1 Acre), 301/ AA/6/1/2 (0.38 Guntas), 301/AA7/3 (0.10 Guntas), 303/14 (0.31 Guntas) విస్తీర్ణం 2.39 ఎ.గు. కొనుగోలు చేయుటకై ఒప్పందం చేసి ఉన్నారు. ఇట్టి భూమి విషయమై ఎవరికయిన, ఏదైనా క్లైయిమ్స్, హక్కులు, అథారిటీ, ఆక్షేపణ ఉన్న ఎడల క్రింద తెలిపిన మా చిరునామాకు వారము లోగ సంబంధిత ధ్రువపత్రాలు ఆధారాలతో సంప్రదించగలరు. తదుపరి ఎలాంటి ఆక్షేపణలు పరిగణించబడవు.

**S. S. SRIDHAR RAO**
**Advocate**
Road No.5, Vidyuth Nagar, Dilsukh Nagar, HYD
**Mobile No: 9652885481**

